## కథ

# ప్రాయశ్చిత్తం

సాకేత బస్టాప్ దగ్గర చాలాసేపట్నుంచి బస్ కోసం వెయిట్ చేస్తున్నది. బస్సు యింకా రాలేదు. ఆమెలో క్షణక్షణానికి అసహనం పెరిగిపోతున్నది. ఆమె కట్టుకున్న నీలిరంగు టస్సర్ సిల్క్ చీర..కుచ్చెళ్లు వూగుతూ గాలితో ఆడుకుంటున్నాయి! తెల్లటి అందమైన ఆమె శరీర వర్ఛస్సుకి ఆ నీలి రంగు బాగా నప్పి చూపరులను అమితంగా ఆకర్షిస్తున్నది.

ఇంతలో సడన్ బ్రేకుతో స్కూటరు వచ్చి ఆమె పక్కనే ఆగింది. అభిషేక్ స్కూటరు దిగి సాకేత దగ్గరకు వచ్చి నించుని ఆమె కళ్లల్లోకి చూస్తూ ''హాయ్'' అన్నాడు.

''హలో'' అంది సాకేత, అతనెందుకొచ్చేడో అర్థం కాకపోయినా, అతనితో అంతగా పరిచయం లేదు. వారం రోజుల క్రితం చంద్రిక పెళ్లికని వెళ్లింది. చంద్రిక తనకి ప్రాణ స్నేహితురాలు. ఆ పెళ్లిలో పెళ్లికొడుకు ఫ్రెండ్‌గా అతను పరిచయం అయేడు. అంతే!

ఏదో బ్యాంకులో పన్చేస్తున్నానని చెప్పేడు.

తను అంతగా పట్టించుకోలేదు.

''బస్సుకోసమేనా? ఇవాళ బస్సులు స్ట్రయికండీ!'' అన్నాడు నవ్వుతూ.

''అయ్యో. నాకు తెలీదు. ఇప్పుడెలా?'' కంగారుగా అంది.

''నో ప్రోబ్లం. మీకు అబ్జక్షన్ లేకపోతే నా స్కూటరు మీద డ్రాప్ చేస్తాను. రండి. మా బ్యాంక్‌కి అట్నుంచే కదా వెళ్లాలి!''

సాకేత యిరకాటంలో పడింది.

స్కూటరు మీద పరాయి మగాడి వెనక కూర్చుని యిప్పటి దాకా ఎప్పుడూ వెళ్లలేదు.

''ఫర్వాలేదండీ. నేను ఆటోలో వెళ్లిపోతాను'' అనేసి మరి మాట్లాడ్డానికి అవకాశం యివ్వకుండా వెంటనే ఆటోని పిల్చి ఎక్కేసింది సాకేత. ఆమె పడుతున్న కంగారుకి నవ్వొచ్చింది అభిషేక్‌కి.

'ఈ...మధ్యతరగతి అమ్మాయిలు యింతే. ఇలాంటి అమ్మాయిలు మగాళ్ల మీద కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలు ఏర్పరుచుకుంటారు! అవి మార్చుకోరు! తాము జాగ్రత్తగా వుంటూ తమ చుట్టూ గిరిగీసు కూర్చుంటారు! ఇలాంటి వాళ్లని యివతలకి తేవడానికి కష్టపడాలి మరి!' 'అనుకున్నాడు.

ప్రతీరోజూ ఏదో ఒక సాకుతో బస్టాప్‌లో ఆమెని కలుస్తూనే వున్నాడు అభిషేక్. ఆమెని చూడకుండా ఒక్క రోజైనా వుండలేని స్థితికి వచ్చేడు. కాని తన మనసులోని మాట ఆమెతో చెప్పడానికి భయంగా వుంది.

''నేను నిన్ను ప్రేమిస్తున్నాను సాకేతా!'' అని అంటే చాచి లెంపకాయ కొడ్తుందేమో? అయినా ధైర్యం చెయ్యాలి. ఎన్నాళ్లిలా ముసుగులో గుద్దులాట? తన మనసుకి నచ్చిన అమ్మాయిని ప్రేమించటం నేరం కాదు. కాని ఈ విషయం ఆమెకి చెప్పడం ఎలా?

రోజులు గడుస్తున్నాయి. కాని ''తన ప్రేమ సంగతి సాకేతకి ఎలా చెప్పాలి?'' అన్నది అభిషేక్‌కి పెద్ద సమస్య అయిపోయింది.

సాకేతలాంటి కొంతమంది అమ్మాయిలు నిరంతరం సమాజానికి, చుట్టూ వున్నవారికి భయపడుతూ బ్రతుకీడుస్తారు! వాళ్లు అలా కుంచించుకు పోవటానిక్కారణం ఈ సమాజమే! ఇలా వుండాలి..అలా వుండాలి; అని ఎన్నో ఆంక్షలు విధించిన సమాజాన్ని ఎదిరించే ధైర్య సాహసాలు వాళ్ళకి లేవు. సమాజం వేలెత్తి చూపించేది, కాకుల్లా పొడుచుకుతినేది ముఖ్యంగా మధ్య తరగతి వాళ్లనే!

హైక్లాస్ సొసైటీ వాళ్లని సమాజం ఏమీ అనలేదు. వాళ్లు డబ్బుతో సమాజాన్ని గుడ్డిగా నమ్మించ గలరు! పేదరికంలో మగ్గిపోతున్న లోయర్ క్లాస్ వాళ్ళు మాత్రం అన్యాయానికి బలైపోతూ చూస్తూ వూరుకోరు. సమాజం మీద కసినీ-ద్వేషాన్ని పెంచుకుని కక్ష సాధించడానికి అటో-యిటో తేల్చేస్తారు! మధ్య తరగతి మనుషులు మాత్రం ప్రాణం కంటే పరువుకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. అవమానాల్ని దిగమింగుకుంటూ; అన్యాయాన్ని సహిస్తూ, పైకి చెప్పుకుంటే పరువు పోతుందని లోలోపల కుమిలిపోతూనే రోజులు గడిపేస్తారు!

ఒకరోజు అభిషేక్ ధైర్యం చేసి అన్నాడు.

''సాకేతా! నేను మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి.''

''ఇక్కడ మాట్లాడండి..'' అంది ఆమె నవ్వుతూ.

ఆమె నవ్వితే వెన్నెల విరబూసినట్లు, మల్లెలజల్లు కురిసినట్టు వుంటుంది!

''ముఖ్యమైనది అంటున్నాను కదా...నలుగురిలో యిలా నిలబడి మాట్లాడితే అంతగా బాగుండదనీ..'' అటూ-యిటూ చూస్తూ నసిగేడు.

''అయితే ఏం చెయ్యమంటారు?'' చురుగ్గా చూసింది సాకేత.

''ప..క్క..నే ఐస్ క్రీం పార్లర్ వుంది. అక్కడ కూర్చుని మాట్లాడుకుందాం. చూడండి యిదుగో ఈ పక్కదే..'' వేలితో చూపిస్తూ అన్నాడు.

''అక్కడికా!'' సందేహిస్తూ అంది.

రోజూ అభిషేక్ బస్టాప్‌లో తనని కల్సి మాట్లాడుతున్నాడు. అతని మాటల్లోగాని, చేష్టల్లోగాని వెకిలితనం లేదు. మనిషి మంచివాడిలాగే కనిపిస్తున్నాడు!

''సరే. పదండి. అక్కడే కూర్చుందాం''

''సాకేతా! నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఐ లవ్ యు సోమచ్. నిజంగా. ప్రామిస్!'' ఆమె ముఖంలోకి చూస్తూ అన్నాడు.

సాకేత చటుక్కున లేచి నించుంది.

''మీలాంటి డబ్బున్న వాళ్ళకి 'ప్రేమ' అంటే జస్ట్ టైమ్ పాస్ కోసం ఆడుకునే ఆట లాంటిది! దయచేసి యింకెప్పుడూ ప్రేమ విషయం నాదగ్గర ఎత్తకండి.'' అంది కటువుగా.

''ఇదెక్కడి జడపదార్థంరా బాబూ! అర్థం చేసుకోదేంటి?'' సాకేతని వింతగా చూసేడు ఒక్క నిముషం!

''ఎందుకండీ ప్రేమంటే అంత మండి పడతారు? మీరెప్పుడైనా ప్రేమలో ఓడిపోయేరా? తేరుకోలేనంతగా దెబ్బతిన్నారా?'' కావాలనే నిష్ఠూరంగా అడిగేడు అభిషేక్.

''నో. నో. అదేం లేదు. నా దృష్టిలో ప్రేమంటే...ఒక భాషాతీతమైన భావ సంబంధమైన..అనిర్వచనీయమైన..అద్భుతమైన మానసిక అనుభూతి! అంతేకాని..'' యింకా ఏదో చెప్పబోతున్న సాకేతకి అడ్డువస్తూ.

''నిజమే సాకేతా! నేను ఎందరో అమ్మాయిల్ని చూస్తున్నాను. కాని నా గుండెల్లో స్పందన రేపి, నా హృదయాన్ని తీయని గిలిగింతలు పెట్టి చేసుకుంటే యిలాంటి అమ్మాయినే చేసుకోవాలి జీవిత భాగస్వామిగా! ఈమె కోసం జీవితాంతం అయినా వేచి వుంటాను అనిపించేలా చేసిన అమ్మాయి మీరేనంటే నమ్మండి.''

''నా గురించి మీకేం తెల్సు? మా యింటి పరిస్థితులు..''

''నాకంతా తెల్సు సాకేతా! చంద్రిక నాకంతా చెప్పింది.''

''మీరు..నాలో ఏం చూసి ప్రేమిస్తున్నారో తెల్సుకోవచ్చా..''

''చూడండి సాకేతా! ఇష్టం-అయిష్టం అన్నది ఎప్పుడు ఎవరికి ఎవరిమీద ఎందుకు ఏర్పడుతుందో ఎవరూ చెప్పలేరు. నేను మిమ్మల్ని నిజంగానే ప్రేమిస్తున్నాను. సూర్యచంద్రులు వున్నారన్నంత నిజంగా!! నా ప్రేమ మీరనుకున్నట్టు టైం పాస్ కోసం కాదు. నా తండ్రి ఆస్తిపరుడే కావచ్చు. కాని స్వచ్ఛమైన ప్రేమని డబ్బుతో ముడిపెట్టే చీప్ మెంటాలిటి కాదు నాది. మీకిష్టమైతే మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాను..'' అతని మాటల్లోని ఆవేశాన్ని, ఆవేదనని అర్థం చేసుకున్న సాకేత మరేం మాట్లాడలేకపోయింది.

రోజూ అభిషేక్ తన కోసం బస్టాప్ దగ్గర ఎదురుచూడ్డం, తన కోసం అతనుపడే ఆరాటం, ఆ చూపుల్లోని ఆరాధన పసికట్టలేనంత అమాయకురాలు కాదు తను! ఇన్నిరోజులైంది..ఎప్పుడూ అతను హద్దులుదాటి ప్రవర్తించలేదు! హద్దులుదాటి మాట్లాడలేదు!

ఒక్క నిముషం ఆమె హృదయమంతా ఒక అనూహ్యమైన భావనతో నిండిపోయింది. మనసు మయూరిలా నాట్యం చేసింది. కాని..మనసుకి నచ్చినది జరిగినా కూడా ఆమె మనసు సంతోషించడానికి చాలా ఆలోచిస్తుంది! తొందరగా సంతోషించేస్తే తర్వాత అంతే తొందరగా విచారించవల్సి వస్తుం

దేమోనని ఆమె భయం! ఎందుకంటే ఆమె కుటుంబ పరిస్థితులు అలాంటివి!

తను వుద్యోగం చేస్తూ ప్రతీనెలా రెండు వేల రూపాయిలు తెచ్చి తండ్రి చేతికిస్తుంది. రిటైరయి పెన్షన్ తీసుకుంటున్న ఆ తండ్రికి ఏదో వేణ్ణీళ్లకి చన్నీళ్లు అన్నట్టుగా వుంటుంది ఆమె సంపాదన! తన తర్వాత యింకా నలుగురు చెల్లెళ్లు. వాళ్ల చదువులు యింకా పూర్తవలేదు!

''ఏమిటీ సాకేతా! ఇంతసేపయింది. నేను మాట్లాడ్డమే గల అందం, చదువు, వుద్యోగం, ఆస్తి, అంతస్తు అన్నీ వున్నాయి! నాలాంటి అమ్మాయిలకే మీరు ఆకాశంలో చందమామలా అందనంత ఎత్తులో వున్నారు. వయసులో వున్న మనలాంటి వాళ్లం తొందరపడి నిర్ణయాలు తీసుకుంటే సరిపోదండీ! పెద్దల అంగీకారం కూడా వుండాలి. ఆస్తి-అంతస్తు అన్నీ వున్న మీరు ఏదో వయసువేడిలో అలా అన్నా మీ నాన్నగారువాళ్లు ఏమంటారు? వాళ్ళు ఒప్పుకోకపోతే మీరేం చేస్తారు?..ముందు ప్రేమించేం అంటూ వెంట పడతారు. పెద్ద

పాపం ఆ అమ్మాయి మనసులో ఎంతటి తుఫాను దాగి వుంది?!

వెంటనే ఆమె కళ్లు తుడుచుకుని మామూలుగా అవడానికి ప్రయత్నిస్తూ అంది,

''సారీ! నేనేదో అనవసరంగా వాగి మీ మనసుకి కష్టం కలిగించేను. అందరూ అలావుంటారనను. కాని ఎక్కువగా మన సమాజంలో మాలాంటి మధ్యతరగతి వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలు యివే కదా! అన్యాయాన్ని ఎదిరించలేని అసమ




కాని మీరు ఒక్క మాటయినా మాట్లాడ్డం లేదు. ఇంతకీ మీరు...మీ విషయం చెప్పండి. మీరు నన్ను ప్రేమిస్తున్నారా? లేదా? నేనంటే మీకు ఇష్టమేనా? ఇన్ని రోజులై మీరు నన్ను చూస్తున్నారు. నామీద మీ అభిప్రాయం ఏమిటి? నేను ముక్కుకి సూటిగా పోయే మనిషిని! మనసులో ఒక మాట, పైన ఒక మాట వుండవు నాకు! అందుకే ధైర్యం చేసి అడుగుతున్నాను. చెప్పండి. ప్లీజ్.'' అంత ఖచ్చితంగా అతనడుగుతూంటే ఆమె ఒక్కక్షణం తపపటాయించింది.

అభిషేక్ అందగాడు. సంస్కారవంతుడు. కాని..ఆమె భయాలు ఆమెకి వున్నాయి.

''మీకేం తక్కువ? ఏ అమ్మాయైనా యిట్టే ప్రేమించ


వాళ్లని వప్పిస్తాం అంటారు. ఆ పెద్దవాళ్లు వప్పుకోరు. ఏ రిజస్టర్ మ్యారేజో, గుళ్లో పెళ్లో చేసుకుని యింటికి తీసుకు వెళ్తారు. ఆ తర్వాత యింకేముంది! మామూలే...కట్నం చావులు! కిరోసిన్ చావులు..ఆత్మహత్యలు! కన్నతల్లితో కూడా చెప్పుకోలేని కష్టాలు; పరువుకోసం ప్రాకులాటలు..''సాకేత గొంతు జీరబోయింది. అప్రయత్నంగానే ఆమె కళ్ల వెంట రెండు కన్నీటి చుక్కలు జారి ఆమె చీర కుచ్చెళ్లమీద పడ్డాయి.

అభిషేక్ మనసు బాగా కదిలి పోయింది!

న్యాయపతి కమలా రాంజీ

ర్థత; అన్యాయానికి పాల్పడని మంచితనం మా మధ్య తరగతి వాళ్ల ఆస్తులు! అందుకే నాన్నగారు ఎప్పుడూ అంటూ వుంటారు. ''మన తాహతుకు తగ్గవాళ్ళనే చూసుకోవాలి'' అని!...

''ప్లీజ్..కూల్ డౌన్ సాకేతా! మీరు యింత నిరాశావాదులని నేనుకోలేదు. మీ మనసులో ఎంతటి దుఃఖాన్ని, వేదనని దాచిపెట్టుకున్నారు?! కాని ఒక్క విషయం సాకేతా! సమాజంలో అందరూ ఒకలా వుండరు. చెడ్డవాళ్లతో పాటు మంచి వాళ్లు కూడా వుంటారు! 'చెడు' లేనప్పుడు 'మంచి'కి విలువేది? మీరు నా విషయంలో ఎటువంటి అనుమానాలు-భయాలు పెట్టుకోవద్దు. మీ కష్ట-సుఖాలు నావి.




నా కష్ట-సుఖాలు మీవి. జీవితాంతం ఒకరి కొకరం తోడు-నీడగా వుందాం. మీకిష్టమయితే మీనాన్నగార్ని మా యింటికొచ్చి మానాన్నగారితో మాట్లాడమని చెప్పండి. మిగతా విషయాలు నేను చూసుకుంటాను. ఒ.కే.. ఇప్పుడు ఒక్క సారి నవ్వండి. నోట ముత్యాలు రాలితే దోసిలి పడతాను. ఫర్వాలేదు..'' అన్నాడు నవ్వుతూ.

అప్పటికి సాకేత మనసు తేరుకుంది. అతని మీద పూర్తినమ్మకం ఏర్పడింది. అతని మాటలకి అందంగా నవ్వింది. అభిషేక్ తనని సరిగ్గా అర్థం చేసుకున్నాడు. తన మనసు విప్పి మాట్లాడ్డానికి అవకాశం యిచ్చి, జీవితాంతం తోడుగా వుంటానని ముందుకొచ్చిన అభిషేక్ లాంటి భర్తని పొందితే అంతకన్నా అదృష్టం యింకేముంటుంది?!

అతని తండ్రి కోటీశ్వరుడు. అదే ఆమె మనసులో ఏ మూలో ముల్లులా గుచ్చుకుంటున్న భయం!

ఇంటికి వెళ్ళేక తండ్రితో విషయమంతా చెప్పింది సాకేత.

కామేశ్వర్రావు మహదానంద పడిపోయేడు, అనుకో కుండా కూతురికి మంచి సంబంధం వచ్చినందుకు!

కామేశ్వర్రావు కూతుళ్లందరూ చక్కని చుక్కలు!

అందాల అపరంజి బొమ్మలు!

అయినా అతను తన తాహతుకి మించిన సంబంధాలు చేద్దామని ఎప్పుడూ ఆశపడలేదు. ''విద్యావంతుడు, బుద్ధిమంతుడు అయి మంచి వుద్యోగం వుండి, పెళ్లాం-పిల్లల్ని పోషించుకోగల స్తోమత వుంటే చాలు'' అనుకున్నాడు.

మంచిరోజు చూసుకుని కామేశ్వర్రావు సాకేత యిచ్చిన అడ్రసు జేబులో పెట్టుకుని యిల్లు వెతుక్కుని వెళ్లేడు.

చాలా పెద్ద బిల్డింగు అది!

పెద్దగేటు! గేటు తీసి లోపలికెళ్తే యిరువైపుల అందమైన క్రోటన్స్ మొక్కలు! ఎత్తయిన అరుగు!

కాలింగ్ బెల్ కొట్టగానే నౌకరు వచ్చి తలుపు తీసేడు.

లోపల డ్రాయింగ్ రూం చాలా విశాలంగా వుంది. ఖరీదైన సోఫాసెట్లు! నేల కనబడకుండా రెడ్ కార్పెట్ పరచి వుంది! గోడలకి అందమైన ఆయిల్ పెయింటింగ్స్ వేలాడుతున్నాయి! డ్రాయింగ్ రూంలో నాలుగు కార్నర్స్ లోనూ యిత్తడి కుండీల్లోని ఇన్‌డోర్ ప్లాంట్స్ తమ అందంతో యింటి అందాన్ని యినుమడింప జేస్తున్నాయి.

కామేశ్వర్రావు వింతగా చూస్తూ సోఫాలో కూర్చున్నాడు.

అతని మనసులో టెన్షన్‌గా వుంది!

ఇంతటి ధనికులు తన కూతుర్ని కోడలుగా చేసుకుంటారా?

ఏమో?! దాని అదృష్టం ఎలా వుందో?!...

రెండు నిముషాల తర్వాత అభిషేక్ తండ్రి పూజ ముగించుకుని యివతలకి వచ్చేడు. అతన్ని చూడగానే షాక్ తిన్నట్టుగా అలా అచేతనంగా వుండిపోయేడు కామేశ్వర్రావు!

అతను దగ్గరగా వచ్చి పరిశీలనగా చూస్తూ ''నువ్వా! కామేశం! ఎన్నాళ్ల తర్వాత చూసేనురా నిన్ను! నాకీరోజు చాలా సంతోషంగా వుంది. పోయిన వస్తువేదో తిరిగి పొందినంత ఆనందంగా వుంది!'' అన్నాడు నవ్వుతూ.

కామేశ్వర్రావుకి మాత్రం చాలా కోపంగా వుంది.

''నీకు సంతోషంగా వుందేమో కాని నాకు మాత్రం సంతోషంగా లేదు శ్రీహరీ! నా చెల్లెల్ని మోసం చేసిన వ్యక్తిని నేనంత త్వరగా క్షమించలేను.'' అన్నాడు లేచి వెళ్లిపోవడానికి వుపక్రమిస్తూ.

''నా ప్రియాతి ప్రియమైన స్నేహితుడు నన్నర్థం చేసుకుని క్షమించేటంత వుదార స్వభావుడని నాకు బాగా తెల్సు''

''ఏం మాటల్తో పొంగించేద్దామనుకుంటున్నావా? నేను లలితను కాను నీ మాటల గారడిలో చిక్కుకుపోవడానికి!'' రుసరుస లాడుతూ అన్నాడు కామేశ్వర్రావు.

''అది కాదు కామేశం! పరిస్థితులు మనిషి చేత ఎలాంటి పనైనా చేయిస్తాయి.''

''ఏంట్రా ఆ పరిస్థితులు! నా చెల్లెల్ని మనస్ఫూర్తిగా ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని మాట యిచ్చి, యింట్లో వాళ్లని వప్పించి వస్తానని చెప్పి వెళ్లిన వాడివి మరి అడ్రసు లేకుండా మాయమైపోయావు! తర్వాత నీకు పెళ్ళయినట్టు, నువ్వు హాయిగానే వున్నట్టు తెల్సింది! అప్పుడు లలిత నీకోసం ఎంత ఏడ్చిందో, ఎన్ని రాత్రుళ్లు నిద్ర లేకుండా గడిపిందో..నీకు తెలీదు! శ్రీహరి లేని జీవితం నాకొద్దు అంది. చచ్చిపోతానంది. జీవితం అంటే అందని వాటిని ఆశించి, అందలేదని ఆత్మహత్య చేసుకోవటం కాదు. చావు సమస్యకు పరిష్కారం కాకూడదు. జీవితం ఒక పోరాటం. వూపిరి వున్నంత వరకు దాంతో పోరాడాలి!'' అని దానికి బోధ పర్చేను.

ఇంట్లో అందరం దాన్ని ఓదార్చి జీవితంలో ప్రేమ ఒక భాగం కాని ప్రేమే జీవితం కాదని నచ్చజెప్పేం. నిన్నింతలా ప్రేమించిన వాడు ఏ పరిస్థితుల కారణం చేత అలా చేసేడో తెల్సుకోకుండానే అపార్థం చేసుకోవటం మంచిది కాదని చెప్పే..అతను వేరే అమ్మాయిని చేసుకుని ఎలా సుఖంగా వున్నాడో, అలాగే నువ్వు కూడా మేం చెప్పిన సంబంధం చేసుకుని సుఖపడు..అని ఆఖరికి అందరం కల్సి దాన్ని పెళ్లికి వప్పించేం. దాని పెళ్లి చేసేం!''

అంతసేపు ఆవేశంగా మాట్లాడేసర్కి అతనికి ఆయాసం వచ్చింది.

''చూసేవా! పరిస్థితులకి తల వంచి లలిత వేరొకతన్ని పెళ్లి చేసుకుంది! అంతకంటే విషమ పరిస్థితులు నన్ను లలితకు దూరం చేసేయంటే నమ్ము. నువ్వు నమ్మినా నమ్మకపోయినా నేను లలితకి చేసిన అన్యాయానికి దేవుడు నాకు పెద్ద శిక్షే విధించేడు! జీవితాంతం మనశ్శాంతి లేకుండా చేసేడు!

చేసిన తప్పులకు, నేరాలకు సంపూర్ణ న్యాయం జరిగే స్థలం అంతరాత్మ! అంతరాత్మ జరిపే అంతర్మథనం నన్ను నిలువనియ్యక ప్రతీక్షణం నా మనసుని చిత్రవధ చేస్తూనే వచ్చింది...'' దుఃఖంతో శ్రీహరి గొంతు పూడుకుపోయింది! కనుకొలుకుల్లోంచి వస్తున్న కన్నీటిని బలవంతంగా ఆపుకుంటూ మిత్రుడి భుజం పట్టి కూర్చోపెట్టేడు.


''కూర్చోరా. నీకు అన్నీ వివరంగా చెప్తాను.''

మంత్ర ముగ్ధుడిలా కామేశ్వర్రావు తిరిగి కూర్చున్నాడు.

శ్రీహరి మాటలు వింటున్నాడు..

''ఆరోజు నేను యింట్లో వాళ్ళని పెళ్లికి వప్పించి వస్తానని వెళ్లేను. తీరా యింటికి వెళ్లేసర్కి పరిస్థితి భిన్నంగా వుంది. ఇంట్లో మా తాతగారు, పెదనాన్నగారు, ఆయన బావమరిది అంతా వున్నారు. అమ్మ మంచం మీద పడుకుని వుంది. అసలు అమ్మయికి ఎప్పుడు జబ్బు చేసిందో, ఏం జబ్బో కూడా తెలీదు! నేను వెళ్ళగానే ఒక్కసారిగా అందరూ నామీద పడిపోయేరు. మా పెదనాన్నగారి బావమరిదికి ఒక్కర్తే కూతురట. కోట్ల ఆస్తి వుందట. నేను ఆ అమ్మాయిని చేసుకుని తీరాలట! ఆ అమ్మాయిని చేసుకోకపోతే అమ్మ-నాన్న జాయింట్‌గా విషయంతాగి చచ్చిపోతామని ఏడుపులు! అమ్మ అసలే జబ్బుతో మంచం మీద వుంది. ఆ అమ్మాయికి ఒక కాలు వంకర. పొరపళ్ళు, అదీ విషయం. అందం కొరుక్కుతింటామా? వినయ-విధేయతలు కల పిల్ల!'' అంటూ మొదలెట్టేరు.

''నువ్వు ఆదర్శాలు వల్లిస్తూ వుంటావు



కదా. ఇది కూడా ఆదర్శమే అనుకో అన్నారు. ఆదర్శం ముసుగులో ఆత్మవంచన!పైగా "డబ్బు లేక చెల్లెలి పెళ్లి చెయ్యలేని పరిస్థితిలో వున్నాం. వాళ్లు నా చెల్లెలికి చక్కటి సంబంధం చూసి పెళ్లి చేస్తారు. నిన్ను విదేశాలకి పంపించి చదివిస్తాను. నువ్వు తిరిగి వచ్చేక నీపేర్న ఇండస్ట్రీస్ నెలకొల్పుతారు! అన్నారు. అమ్మ కళ్లనీళ్లు చూడలేకపోయేను. వాళ్లకు డబ్బు ముఖ్యం. నాకు నా జీవితం ముఖ్యం! కాని అక్కడ డబ్బు జీవితాన్ని జయించింది!

నేను వాళ్ల చేతుల్లో ఓడిపోయేను.

ఇంతమంది పెద్దవాళ్లు కల్సి నామెడలు వంచి ఆ అమ్మాయిని నాకు కట్టబెట్టేరు!

ఇది పరిస్థితులకి తలవంచడం కాదంటావా కామేశం?! చెప్పు. ఏ జన్మలోనో నేను చేసుకున్న అదృష్టం కొద్దీ నాకు ఒక కొడుకు పుట్టాడు. వాడికివాడి తల్లి పోలికలు వస్తాయేమోనని చాలా భయపడ్డాను. కాని అలా జరగలేదు. వాడిదంతా నా పోలిక!

ప్రేమించిన దానికి అన్యాయం చేసేను. కట్టుకున్న దానికి న్యాయం చెయ్యలేకపోయేను. ఎక్కడికీ వెంట తీసుకు వెళ్లేవాడిని కాను. ఆమెని చూస్తే డబ్బు నోట్లు గుచ్చిన ముళ్ల కంప జ్ఞాపకం వచ్చేది! ఆమెను ఎంతో అసహ్యించుకునే వాడిని!

లలిత జ్ఞాపకాలతో కాలం గడిపేవాడిని! నా భార్య నాముందుకు రావడానికి, నాతో మాట్లాడ్డానికి భయపడేది! ప్రతీ నిముషం "నీవల్లే నేను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోలేకపోయేను. నా అందమైన జీవితాన్ని మీరంతా కల్సి నాశనం చేసేరు!" అని నోటికొచ్చినట్టు తిట్టేవాడిని!

ఆమె మనోవ్యాధితో మంచం పట్టి నా కొడుకు మూడేళ్ల పసివాడిగా వున్నప్పుడే చనిపోయింది. అప్పట్నుంచీ నా కొడుకుని..అభిషేక్‌ని అల్లారు ముద్దుగా పెంచుకుంటూ వచ్చేను. ఇదుగో యిప్పుడు వాడు స్టేట్ బ్యాంక్ ఆఫీసరు! నా ఆశలన్నీ వాడి మీదే పెట్టుకుని బ్రతుకుతున్నాను.

గతం యొక్క చేదు స్మృతులన్నీ వెంటాడి వేధిస్తున్నంత కాలం నేను సంతోషంగా వుండలేను. సంతోషానికి మించిన సంపద లేదు. కాని నాకు సంపద లేదు. ఎన్ని సిరిసంపదలుంటేనేం లాభం? అందుకే నా తప్పునకు నేను ప్రాయశ్చితం చేసుకోవాలనుకుంటున్నాను.

"డబ్బుతో మనశ్శాంతిని కొనలేం" అన్న విషయం జీవితం బాగా నేర్పింది నాకు. నా తల్లిదండ్రులు చేసిన తప్పుని నేను చెయ్య దల్చుకోలేదు.

ప్రేమించిన అమ్మాయితో జీవితం పంచుకోగల అదృష్టం అందరికీ దొరకదు. మనశ్శాంతి కోల్పోయి నేను పడుతు[illegible] మానసిక వేదన నాకు తెలు[illegible] డికీ తెలుసు!

అందుకే..అందుకే..నా కొడుకు సుఖపడాలంటే వాడు ప్రేమించిన అమ్మాయిని..ఆ అమ్మాయి ఎవరైనా..ఎలాంటిదైనా సరే..యిచ్చి పెళ్లి చెయ్యాలని..వాళ్ల పెళ్లికి నేను ఏవిధంగానూ అడ్డురాకూడదని ఏనాడో నిశ్చయించుకున్నాను. అదృష్టవశాత్తు ఆ అమ్మాయి నీ కూతురే కావడం ఏ జన్మలోనోనేను చేసుకున్న పుణ్యం!నేనొక అమ్మాయిని ప్రేమించేను నాన్నగారూ! అన్నాడు అభిషేక్. ఆ అమ్మాయి నీ కూతురని నాకు తెలీదు. ఇప్పుడు తెల్సిన తర్వాత నా సంతోషాన్ని ఎలా వ్యక్తం చెయ్యాలో తెలీడం లేదు.." కళ్లు వత్తుకుంటూ అన్నాడు శ్రీహరి. శ్రీహరి చెప్పిందంతా విన్న కామేశ్వర్రావు క్కూడా మనసంతా భారంగా అయిపోయింది! స్నేహితుడి భుజం తట్టి అన్నాడు.

"శ్రీహరీ! నువ్వు పడుతున్న బాధని నేను అర్థం చేసుకోగలనురా!"

"అర్థం చేసుకున్నావా! అయితే నాదొక చిన్న రిక్వెస్ట్‌రా. నీ కూతుర్ని నాకోడల్ని చెయ్యి. ఈవిధంగానైనా జీవితంలో నేను పోగొట్టుకున్న ఆనందాన్ని తిరిగి పొందనివ్వు..ప్లీజ్"

"ఒరేయ్..అంతగా చెప్పాలా! తప్పకుండా మా సాకేత [illegible]..వేనా!"

"[illegible]!"

"ఏంటి చెప్పరా!"

"నువ్వు...నాకో మాట యివ్వాలిరా."

"లలిత విషయం...మనిద్దరి మధ్య వుండిపోవాలి. పిల్లలకి తెలియనివ్వకు. వాళ్ల లేత మనసులు కలుషితం అవుతాయేమోనని?!"

ఒక్క క్షణం ఆలోచించి కామేశ్వర్రావు అన్నాడు "సరేలేరా! నేను చెప్పను"

మంగళవాయిద్యాల మధ్య, పురోహితుడు పెళ్లిమంత్రాలు చదువుతూ వుంటే సాకేత మెడలో మూడుముళ్లు వేసి తన దాన్ని చేసుకున్నాడు అభిషేక్.

పెళ్లికి వచ్చినవాళ్లు మాత్రం "కాణీ కట్నం లేకుండా అంత పెద్ద కోటీశ్వరుడు ఆ పేదింటి పిల్లని తన కొడుక్కి ఎలా చేసుకున్నాడు?!" అని ఆశ్చర్యపోతూనే వున్నారు!!!?

★

# హేండ్ కర్చీఫ్ సంగతులు

ఇప్పుడు మనం హేండ్ కర్చీఫ్ అనుకుంటున్నది మొదట్లో కర్చీఫ్ మాత్రమే. రెండు ఫ్రెంచ్ పదాల్లోంచి కర్చీఫ్ పుట్టింది. ఇందులో 'కర్' అంటే ఇంగ్లీషులో కవర్, 'చీఫ్' అంటే ఇంగ్లీషులో హెడ్. అంటే కర్చీఫ్ అనేది తొలుత తలపై కప్పుకునేది మాత్రమేనని అర్థం. ఎండల్నించి, అనుకూల వాతావరణ పరిస్థితుల నుంచి మనిషి తనని తాను కాపాడుకోవడానికి ఈ కర్చీఫ్‌ని కనిపెట్టాడు.

నాటి రోమన్లు చదరం ఆకారంలో వుండే ఈ కర్చీఫ్‌లని ధరించేవారట. పదిహేనో శతాబ్దంలో చైనా రైతులు గుడ్డ ముక్కలతో చేసిన రుమాళ్లను ధరించేవారని చెబుతున్నారు. అంతగా బరువు వుండని తేలికపాటి గుడ్డముక్కతో చేసిన ఈ రుమాళ్లను చైనా రైతులు ఎండ బారిన పడకుండా తలపై ధరించేవారట. వీటిని చూసిన ఫ్రెంచ్ నావికులు తమ ఇళ్లల్లో స్త్రీలకు తెచ్చి ఇచ్చేవారుట. పైగా అవి చైనీస్ సిల్క్‌తో మరింత ముచ్చటగా వుండడంతో ఫ్రెంచ్ స్త్రీలకు బాగా నచ్చాయి. దీనికి మొదలు కర్చీఫ్ అని పేరు పెట్టింది వాళ్ళే. సాధారణంగా మల్లెపూవులా తెల్లగా, మెత్తగా వుండే గుడ్డతో ఈ కర్చీఫ్‌లను తయారు చేసేవాళ్లట. మొదట్లో కర్చీఫ్‌ని ఫ్రెంచ్ వారు 'కవర్ చెఫ్' అనేవారు. తర్వాత అదే కర్చీఫ్‌గా మారిపోయింది.

బరువు వుండని తేలికపాటి గుడ్డ ముక్కతో చేసిన ఈ రుమాళ్లను చైనా రైతులు ఎండ బారిన పడకుండా తలపై ధరించేవారట. వీటిని చూసిన ఫ్రెంచ్ నావికులు తమ ఇళ్లల్లో స్త్రీలకు తెచ్చి ఇచ్చేవారుట.

పదిహేనో శతాబ్దంలో ఇంగ్లండ్‌లో నాప్‌కిన్‌ల వాడకం వుండేది. ముక్కూ మొహం తుడుచుకోవడానికీ, భోజన సమయంలో చేతులు తుడుచుకోడానికీ నాప్‌కిన్ ఉపయోగించేవారు. ముక్కు శుభ్రతకోసం ఆంగ్లేయులు కర్చీఫ్‌ని ఎప్పుడూ చేతుల్లో వుంచుకునేవాళ్లు. అలా కర్చీఫ్ కాస్తా హేండ్ కర్చీఫ్ అయింది. జేబులోవున్న వస్త్రాలు వ్యవహారంలోకి వచ్చేసరికి అది జేబురుమాలు అయింది. ఇప్పుడు స్త్రీలకు హేండ్‌బ్యాగ్‌లు వచ్చాయి కాబట్టి జేబురుమాళ్లు అనే మాట కూడా పోయి కేవలం కర్చీఫ్‌లు మిగిలిపోయాయి. ఇన్నేళ్ల చరిత్రలో కర్చీఫ్ ఎంతో మారిపోయింది. దాని రూపురేఖలే కాదు, వాడకం తీరులోనూ మార్పు వచ్చింది. ఇప్పుడు కర్చీఫ్‌లను పబ్లిసిటీ కోసం కూడా వాడేస్తున్నారు. కొన్ని కంపెనీలు అందమైన కేలండర్లని కర్చీఫ్‌లపైన ముద్రిస్తున్నాయి.

అయితే ఇటీవలి కాలంలో ప్రతి రెస్టారెంట్‌లోనూ పేపర్ నాప్‌కిన్స్ రావడంతో ఈ కర్చీఫ్‌ల వాడకం కొంత తగ్గిపోయిందని అంటున్నారు. ఉన్నత వర్గాలలో ముఖ్యంగా బిజినెస్ వర్గాలలో సూటు జేబులో తెల్లటి హేండ్ కర్చీఫ్ ఇప్పటికీ కన్పిస్తుంది. అదొక ఫ్యాషన్‌గా మారిపోయింది.

-ఎన్. కృష్ణవేణి